



# కరపత్రం

SINCE 2014

మంగళవారం డిసెంబర్ 10 2024 | సంపుటి :0 | సంచిక : 62 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు..

# 4 కోట్ల బిడ్డల భావోద్వేగం



- డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.
- 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు.

రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు. భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు.

"స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపింది. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం. సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం.

తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతులను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూసలు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం.

## తెలంగాణ అసెంబ్లీ

### సమావేశాలు 16వ తేదీకి వాయిదా



హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రకటనపై సభ్యులు మాట్లాడిన తర్వాత సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. తరువాయి పేజి 2లో

## చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడే..

# తేల్చిచెప్పిన హైకోర్టు

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కు తెలంగాణ హైకోర్టు లో షాక్ తగిలింది.

2 లో

## తెలంగాణ తల్లి ఓ వ్యక్తికి, కుటుంబానికి పరిమితం కాదు: పొన్నం ప్రభాకర్




2 లో

## వసతి గృహాల్లో సదుపాయాల కల్పన.. రూ.5వేల కోట్లు కేటాయించాం:

**నెలలో ఒక రోజు వసతి గృహాలకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎంతో పాటు సభ్యులందరూ వసతి గృహాలను పరిశీలిస్తారని చెప్పారు.**


హైదరాబాద్: నెలలో ఒక రోజు వసతి గృహాలకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎంతో పాటు సభ్యులందరూ వసతి గృహాలను పరిశీలిస్తారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో భట్టి విక్రమార్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. డిసెంబర్ నెల నుంచే హాస్టళ్లలో పర్యటిస్తామని.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఇందుకోసం రూ.5వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. గత పదేళ్లలో డైట్ ఛార్జీలు పెంచలేదని.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే డైట్ ఛార్జీలు పెంచినట్లు భట్టి తెలిపారు.



# సోనియా గాంధీ లేకుంటే

## మరో జన్మలోనూ తెలంగాణ వచ్చేది కాదు

- సోనియా గాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.
- శాసనసభలో ఆయన మాట్లాడారు.
- ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన రోజు.. నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు.



హైదరాబాద్: ఈ విషయాన్ని సభలో ప్రతిపక్ష నేత గతంలో స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్లలో నీళ్లు, నిధులు, నియామకాలు ఏమీ రాలేదని చెప్పారు. అమ్మలాంటి తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుంటున్న ఈరోజు.. సభకు వచ్చి శుభాకాంక్షలు చెప్పేది పోయి.. బయట నిరసనలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.



తెలంగాణ రావడానికి కారణం సోనియాగాంధీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తరువాయి పేజి 2లో

# నిరసన తెలుపుతున్న

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసిన పోలీసులు



- ప్రధాన ప్రతిపక్షం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి.
- సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని, అరెస్టు చేశారు.
- అనంతరం కేటీఆర్, కవిత సహా పార్టీ ప్రజాప్రతినిధులను పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.



సోమవారం ఉదయం దీక్షా విజయ్ దివస్ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోతో కూడిన టీషర్టులను ధరించి అసెంబ్లీకి బయల్దేరారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. తరువాయి పేజి 2లో

# బి.ఆర్.ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయం ప్రారంభం





**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్ నియోజక వర్గం.**

నిన్న డిసెంబర్ 9వ తేదీన గండి మైసమ్మలో బి.ఆర్.ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయాన్ని పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెలంగాణ తల్లి వేషధారణలో పాల్గొన్న పిల్లలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యాలయ ప్రారంభ అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడైన శంబీపూర్ రాజును కేటీఆర్ స్వయంగా అధ్యక్ష ఆసనంలో కూర్చుండ బెట్టారు. పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇండ్ల కొరకు దరఖాస్తులెన్ని ? కేటాయింపులెన్ని ?

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

**మేడ్చల్ జిల్లాలోని పేదలు సొంతింటి కోసం ఎదురు చూస్తున్నారు. చాలామంది అప్పులు చేసి స్థలాలు కొనుగోలు చేశారు.**



ఇందిరమ్మ పథకంలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇవ్వడంతో ఇంటి నిర్మాణానికి డబ్బుల్లేని పేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరీక్షిస్తున్నారని భారత రాష్ట్ర సమితి నాయకులు విమర్శిస్తుంటే,తాజాగా, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టుకున్న వారికి ఇంటి నిర్మాణానికి నిధులిస్తామని సర్కారు చెప్పడంతో దరఖాస్తులుదారుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని స్థానిక కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. ఎన్నో ఏండ్లుగా సొంత ఇండ్లు లేక పేదలు అనేక అవస్థలు పడుతున్నారని ప్రతిపక్షాలు అంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలని. సెగ్మెంట్‌కు 3,500 ఇండ్లు ఏ మాత్రం సరిపోవు. వాటిని పెంచాలి. కొన్నేండ్లుగా గుడిసెల్లో జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని సీపీఐ నాయకుడు శ్రీ కావలి నర్సింహ డిమాండ్ చేసారు ఏదేమైనా మాకు ఇండ్లు మంజూరు అయితే చాలని దరఖాస్తు దారులు ఎదురు చూస్తున్నారు.

# సోనియా గాంధీ 78వ జన్మదిన సందర్భంగా శివాలయంలో బొమ్మల గుడిలో అన్నదాన కార్యక్రమం.......

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 9......**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) దేవస్థానం లో ఏమ్మెల్సీ బల్మూర్ వెంకట్ నాయకత్వంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న అద్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శివాలయంలో సోనియా గాంధి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం నిరుపేదలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి లో హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ ఎండీ సలీం పాషా,కసుబోజుల వెంకన్న అద్వర్యంలో సోనియా గాంధి జన్మదిన సందర్భంగా హన్ మాన్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కసుబోజుల వెంకన్న మరియు సాయిని రవి మాట్లాడుతూ సోనియా గాంధి రెండు పర్యాయాలు ప్రధానిగా అవకాశాలు వచ్చినా త్యాగం చేసి దేశ ప్రజల సంక్షేమం కోరుకున్న మహనీయురాలని, తెలంగాణ ఇచ్చిన ప్రధాత అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నిదులు, నియామకాలు, నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు, విద్యార్థులు ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు,ప్రాణ త్యాగాలు చేశారని తెలంగాణ ప్రజల గోస చూసిన సోనియా గాంధి మనసు చలించి పోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో దైర్య సాహసం చేసి తెలంగాణా ప్రజల మనుగడను దృష్టిలో పెట్టుకొని దేశంలోని ఎంపీ లను ఒక్క తాటిపై నిల్పోబెట్టి తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించి బిల్లు పాస్ చేయించి ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఘనత సోనియా గాంధి కే దక్కుతుందని ఈసందర్భంగా తెలియజేస్తూ ఆమె ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడుని కోరుకుంటూ రాబోయే రోజుల్లో భారతదేశానికి రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేసి భారత దేశాన్నీ సుభిక్షంగా, అబివృద్ధి బాటలో నడిపించాలని కోరుకుంటూ మళ్ళీ ఒకసారి సోనియా గాంధి కి కాంగ్రెస్ పార్టీ తరపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి,24 వ వార్డు కౌన్సిలర్ సాయిని రమా,ఎండీ .సలీం పాషా,చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,అరుకాల కార్తీక్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,పందిళ్ళ శంకర్,విజయగిరి శ్యాం,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, గడ్డం రమేష్,అకినపెల్లి మహేందర్, కటుకోజ్వుల శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి అమ్మ సోనియా గాంధీ...

- ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..
- రక్త దానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు....
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్....



**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 9**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రధాన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ అభివర్ణించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకర పట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, మిఠాయి పంపిణీ, పండ్లు చేశారు . ఈ సందర్భంగా బసవయ్య గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము, అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రకటన కోసం నాటి కేంద్ర ప్రభుత్వం లోని ఆర్థిక మంత్రి చిదంబరం చే డిసెంబర్ 9న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రకటన చేయించారని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రధాన సోనియాగాంధీ అమ్మ సోనియా గాంధీ తెలంగాణ తల్లిగా అభివర్ణించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల పోరాట ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధించిందని, ప్రత్యేక రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వము రాష్ట్ర ప్రజలను ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకొని అధికారం కట్టబెట్టారని, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం సూచన ,రాష్ట్ర నాయకత్వం, సూచనల మేరకు నాటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి అయిన ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం ,ఎమ్మెల్యేలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేయడం జరుగుతుందని, కొన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలను రైతులను ప్రక్కదారి పట్టించేందుకు అబద్ధపు ప్రచారాలు చేయడం జరుగుతుందని, ప్రజలు రైతులు అబద్ధప మాటలు నమ్మవద్దని, ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము సంక్షేమ పథకాలను ప్రవేశ అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి రజక, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మాజీ సర్పంచులు గోడిశాల రాజ కొమురయ్య గౌడ్, పల్లె పాపిరెడ్డి, తాటికొండ సదానందం చారి, కవ్వ పద్మ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహమ్మద్ షారుక్, నాయకులు దేవునూరి కిష్టయ్య, కుమార్, షారుక్ ,ప్రవీణ్, రాయ మల్లు, వీరయ్య, తిరుపతి, రాజ కొమురయ్య, తోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు .....

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 9......**
జమ్మికుంట పట్టణంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత నాలుగు కోట్ల ప్రజల 60 ఏళ్ల కలను సహకారం చేసిన సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పరశురామారావు కిసాన్ సెల్ అధ్యక్షులు పూదరి రేణుక మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి పూదరి శివ పాతకాల అనిల్ పంజాల అజయ్ మైస మహేందర్ రాజేశ్వరరావు రామ్ రాజబాబు తిరుపతి శ్రీనివాస్ బుడిగె శ్రీకాంత్ తోట స్వప్న పిడుగు భాగ్య లింగారావు దొడ్డ సదానందం దొడ్డ శ్రీకాంత్ మైస రమేష్ పింగిలి రాకేష్ బోనగిరి ప్రశాంత్ దేశిని శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం హైదరాబాదులో జరిగే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు పట్టణం నుండి భారీ ఎత్తున హైదరాబాద్ కు తరలి వెళ్లడం జరిగింది

# ఉన్నత చదువుతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

**– వాసవి వనితా కల్బ్ అధ్యక్షురాలు :**

**పూర్ణిమ కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 9.....**



జమ్మికుంట పట్టణంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ మాట్లాడుతూ – విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో, ఉపాధ్యాయుల సూచనలతో చదవగలిగినప్పుడు మంచి మార్కులు సాధిస్తారని ఉన్నత చదువులు చదివితేనే ఉన్నతమైన జీవితం లభిస్తుందని జమ్మికుంట వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో విద్యార్థులకు వాసవి వనితా క్లబ్ తరపున పదవ తరగతి చదివే విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పరీక్షల మెటీరియల్ అందించారు. విద్యార్థులు బాగా చదివి మంచి జి.పి.ఏ సాధించాలని, 10జి .పి .ఏ సాధించిన విద్యార్థులకు 'మా వనిత వాసవి క్లబ్ తరపున చక్కటి పురస్కారం అందిస్తామని' వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా,ఉపాధ్యాయులు రమేష్, సంతోష్ కుమార్, అవినాష్,ఐలయ్య, స్రవంతి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి గా... పంజాల మహేష్ గౌడ్........

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట**
గత 10 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ, జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన పంజాల మహేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్నందుకు నాకు ఓటు వేసిన మరియు నాకు సహకరించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, విద్యార్థి విభాగం నాయకులకు ధన్యవాదాలు, మండలంలోని యువతను సమన్వయ పరుస్తూ ప్రజా పాలనను ప్రజల్లోకి పూర్తి స్థాయిగా తీసుకెళ్తూ మండల యువతకి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ పనిచేస్తాను



# ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

**కరపత్రం రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 9.**
ఘనంగా తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సది ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, మాజీ ఉప సర్పంచ్ వేగొలపు శ్రీనివాస్, తీగల సదయ్య, వేగొలపు సంతోష్, సట్ల రాజ్ కుమార్, తీగల కనకయ్య, పొన్నం తిరుపతి వేగోవులకు రాయమల్లు, వేగోళపు బాపు, గొల్లపల్లి రాయ మల్లు, పందుల సోము, ఎర్రం శంకర్, చిందం మహేందర్ నాడెం సదానందం, మచిడీ వెంకన్న, ఎండి అంకుస్, జక్కుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అధికారం పైనే ప్రేమ, తాపత్రయం

**తెలంగాణ తల్లి విగ్రహం రాష్ట్ర ప్రజల మనోభావాలకు అద్దం పడుతుంది**

**అసెంబ్లీ సమావేశములో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**కరపత్రం** హైదరాబాద్ డిసెంబర్ 9

తెలంగాణ, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభిప్రాయం చెప్పకుండా బయట ఉండడాన్ని చూస్తే వారికి అధికారం పైనే ప్రేమ, తాపత్రయం ఉందన్న అభిప్రాయం కలుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో చేసిన ప్రకటనపై ఆయన మాట్లాడారు. సభలో ఒకసారి ప్రకటన చేసిన తర్వాత దానిపై సహజంగా చర్చే ఉండదు.. కానీ అందుకు భిన్నంగా కొత్త సాంప్రదాయానికి తెర లేపుతూ ప్రకటనపై సభ్యులందరూ తమ తమ అభిప్రాయాలు చెప్పాలని కోరారు. అయితే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభకు దూరంగా ఉండటం చూస్తే వారికి తెలంగాణపై, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రేమ లేదని సభ్యులంతా భావిస్తున్నారని తెలిపారు.

13 డిసెంబర్ 2014లో ఇదే సభలో నాటి సభా నాయకుడు, సీఎం సభలో మాట్లాడుతూ.. సోనియాగాంధీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. వారి చొరవతోనే తెలంగాణ ఏర్పడింది. అందులో ఎవరు సందేహించాల్సిన అవసరం లేదని.. మరోసారి వారికి నా ధన్యవాదాలు అసెంబ్లీ రికార్డుల్లో అధికారికంగా తెలియజేస్తున్నాను.. అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

తెలంగాణ ఏర్పాటుకు కొన్ని దశాబ్దాలుగా పోరాటం జరుగుతుంటే డిసెంబర్ 9న యూపీఏ చైర్ పర్సన్ గా సోనియా గాంధీ గారు తన జన్మదినం సందర్భంగా



హోంమంత్రి చిదంబరంతో అధికారికంగా ప్రకటన చేయించారని గుర్తు చేశారు. సభ్యులు సభలో ఉండి తెలంగాణ ఏర్పాటుకు కారణభూతురాలైన సోనియాగాంధీని, ఆమె నిర్ణయాన్ని.. తెలంగాణ అమరుల కలలు నిజం చేసిన ఆమె ప్రకటనకు సభ మొత్తం ఏకగ్రీవంగా కృతజ్ఞతలు చెప్పాల్సి ఉంది. రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయంలో అద్భుతంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరుగుతుంది.. రాష్ట్రం మొత్తం పండుగలా జరుపుకుంటుంటే ఈ పండుగ మాకు అవసరం లేదని టిఆర్ఎస్ నేతలు బయటికి పోవడం ఏ సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం, ప్రతిపక్షం అభిప్రాయాలు చెబితేనే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందని... పెద్దల సభ శాసనమండలిలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై నేను ప్రకటన చేస్తే సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారని.. హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.

కేటీఆర్, హరీష్ లు సభలో ఉండి అభిప్రాయాలు చెబితే బాగుండేది. వారు మమ్మల్ని పొగడాలని, తెలంగాణ తల్లి విగ్రహం గొప్పగా ఉందని చెప్పాలని మేము కోరుకోవడం లేదని అన్నారు.

భిన్నాభిప్రాయాలు ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో సభను నడిపామని, తెలంగాణ బిల్లు చర్చకు వచ్చినప్పుడు నేను డిప్యూటీ స్పీకర్ గా, శ్రీధర్ బాబు శాసనసభ పక్ష వ్యవహారాల మంత్రిగా అందరికీ అవకాశం ఇచ్చామని గుర్తు చేశారు. ఆనాడు అంతా సభలోనే ఉండి అభిప్రాయాలు చెప్పారు ఎవరు సభను వదిలి వెళ్ళలేదు.. ఆనాడు తీవ్ర భావద్రేకాలు ఉన్న అందరూ సభలోనే ఉండి వారి వారి అభిప్రాయాలు తెలియజేశారని వివరించారు.

తెలంగాణ

తెలంగాణ తల్లి ఉత్సవాలను డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిరంతరం అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని ఇది మనందరి బాధ్యత అని అన్నారు.

ఆగస్టు 15 జనవరి 26 పండగల జరుపుకుంటాం.. డిసెంబర్ 9న కూడా అధికారిక నిర్వహణకు గెజిట్ విడుదల చేసి అధికారిక లాంచనాలు పూర్తి చేస్తాం అన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం చూస్తుంటే ఒక అమ్మ, ఒక నాయనమ్మ కనిపిస్తున్నారు చేతులెత్తి దండం పెట్టాలి అనిపిస్తుంది. పంటల పచ్చదనానికి ఆకుపచ్చ చీర ప్రతిబింబం, రాజ్య హింస పెరిగినప్పుడు ప్రజలు తిరుగుబాటు చేస్తారు దానికి పీఠం పైన పిడికిళ్ళు, ఎరుపు ప్రగతిశీల భావాలు ఉద్యమాలకు గుర్తు, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ సుభిక్షంగా ఉండాలని ఆపన్న హస్తం తో ఆశీర్వదిస్తారు, తెలంగాణలో పండే పంటలన్నీ తల్లి చేతిలో చూపిస్తున్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విగ్రహంలో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఈ విగ్రహం తెలంగాణ ప్రజల మనోభావాలకు అద్దం పడుతుందని .. ప్రత్యేక దృష్టి సారించి అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని విగ్రహ ఏర్పాటును విజయవంతంగా పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం

**అసెంబ్లీ లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**కరపత్రం డిసెంబర్ 9 జన తెలంగాణ ,**

ఇవ్వాళ చరిత్రలో నిలిచిపోయే రోజు.. మన అస్తిత్వనికి ప్రతికలైన వ్యవసాయం చేసుకునే తల్లిని ఇవ్వాల తెలంగాణ తల్లి రూపంలో గౌరవించుకునే సందర్భం

నాకు తెలంగాణ అంటే ఎక్కడ లేని అభిమానం అందుకే 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశా.. 3 సంవత్సరాలు మంత్రి పదవిని అనుభవించే అవకాశం ఉన్న రాజీనామా చేసిన తర్వాత మళ్ళీ అటు వైపు చూడలే.. మిలియన్ మార్చ్ లో రబ్బర్ బుల్లెట్స్ తగిలినా వెనక్కి తగ్గలే..

ఇన్ని చేసిన తర్వాత కూడా రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాదు.. మన తల్లిలాంటి తల్లి లేకుండా కిరీటాలతో, వజ్ర వైడుర్యాలతో ఉన్న తల్లిని తీస్తారా అని కామెంట్స్ బాధాకరం

తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగో, మన పల్లెటూరి తల్లిలాగో ఉంటుందని భావిస్తే.. ఇదేంటి ఇలా ఉందనిపించింది..



మన పోరాటాలు, ఉద్యమాలు, శ్రమజీవులకు ప్రతీకలైన వ్యవసాయం చేసుకునే మన తల్లిలాగ ఉండాలని ఇవ్వాల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన తెలంగాణ తల్లిని ఆవిష్కరించింది.. తెలంగాణ అంటే ఆత్మగౌరవం, స్వేచ్ఛా, చైతన్యం.. కానీ, గత పదేండ్లలో జరిగిన సంఘటనలు మనకు మాయని మచ్చల్లా వెంటాడుతున్నయి

అందుకే, ఇప్పుడు తెలంగాణ అస్థిత్వాన్ని సరైన స్థానంలో నిలబెట్టాల్సిన అవసరం ఏర్పడింది.

ఈ క్రమంలోనే మన అస్థిత్వానికి ప్రతీకలు, నిజాయితీకి నిలువుటద్దాలు, కష్టానికి ప్రతిరూపాలైన వ్యవసాయం చేసుకునే స్త్రీమూర్తిని.. పోలిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాం.

తెలంగాణ తల్లి నమూన విడుదల చేయగానే.. తలపై కిరీటం లేదు, మెడలో నెక్లెస్ లేదు, వంటికి పట్టుచీర లేదు.. తెలంగాణ అస్థిత్వాన్ని ఆగం చేస్తున్నరని కొందరు కామెంట్స్ చేస్తున్నరు.

మన తల్లికి కిరటం లేదు.. మన తల్లికి మెడలో నెక్లేస్ లేదు.. అచ్చ తెలంగాణ మహిళను పోలి ఉంటే ఆస్తిత్వం దెబ్బతిందా..కిరీటం లేదని అమ్మను అమ్మ కాదంటమా.. ఇదెక్కడి వాదన మంత్రిగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకునిగా.. నేను వాళ్లకు ఒక మాట చెప్పదల్చుకున్న..

రాజకీయ ఎదుగుదల కోసం తెలంగాణ పేరు తొలగించుకునే అవకాశవాద పార్టీ కాదు కాంగ్రెస్..

రాజకీయాల కోసం తెలంగాణను తీసేసి బీఆర్ఎస్ అని పెట్టుకున్నవాళ్లకి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు ఈ రాష్ట్రంలో పార్టీ పేరుకు ముందు తెలంగాణ అని రాసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్..

# మాజీ సర్పంచుల అరెస్టుల పట్ల మాజీ మంత్రి హరీష్

**కరపత్రం డిసెంబర్ 9 జన తెలంగాణ,**

పెండింగ్ బిల్లులు చెల్లించాని కోరుతూ, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చేందుకు వస్తున్న మాజీ సర్పంచుల సంఘం నాయకులను, మాజీ సర్పంచులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.తమ న్యాయమైన డిమాండ్ల కోసం సర్పంచులు గొంతెత్తితే పాపం అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుండటం శోచనీయం.

ఏడాది కాలంగా మాజీ సర్పంచుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటం దుర్మార్గం.

ఇప్పటికే నాలుగైదు సార్లు హైదరాబాద్ కు వచ్చి మోర పెట్టుకున్నారు. నిరసనలు తెలిపితే నిర్బంధిస్తున్నారు. అరెస్టులు చేస్తున్నారు.

అప్పులు చేసి, భార్య పిల్లల మీద బంగారం అమ్మి పనులు చేసామని, పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని మాజీ



సర్పంచులు వేడుకుంటే ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తున్నది.

కేసీఆర్ గారి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారు.

ఉత్తమ గ్రామాలకు తెలంగాణ కేరాఆఫ్ అడ్రస్ గా నిలిచిందంటే, ప్రధాని అవార్డులు, పంచాయతీ అవార్డులు సాధించిందంటే అందులో సర్పంచుల పాత్ర కీలకం.

గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ సర్పంచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా?

ముఖ్యమంత్రి ఏ%తీవఝుత్ప్రభిఖఅబఎబశ్రీఖ% గారూ.. వారి పట్ల ఎందుకు ఇంత కఠినంగా వ్యవహరిస్తున్నారు?

బడా కాంట్రాక్టర్లకు వందల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారు. కానీ పేద సర్పంచులు పనులు చేసిన పాపానికి శిక్ష వేస్తున్నారు. ఇదేం న్యాయం. ఇంకెన్నాళ్ళు వాళ్లు ఇలా రోడ్డెక్కి పోరాటం చేయాలి.

ముఖ్యమంత్రి లేదా పంచాయతీ శాఖ మంత్రి మాజీ సర్పంచులను చర్చలకు పిలవాలని, వారి పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:కరపత్రం**

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన ఈ రోజు (డిసెంబర్ 9) చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్లు అవహేళనకు గురైందని చెప్పారు. రాష్ట్ర సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు.

తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరం ‘టీజీ’ అని రాసుకున్నామని, వాహనాలు, కార్యాలయాల మీద కూడా అదే రాసుకున్నామని చెప్పారు. కానీ, గత ప్రభుత్వం మాత్రం ‘టీజీ’ అక్షరాలు కాదని, టీఎస్ అని పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని మండిపడ్డారు.

“ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ‘టీఎస్’ను ‘టీజీ’గా మార్చాం. ఉద్యమ రోజుల్లో ఎక్కడ విన్నా.. ‘జయ జయహే తెలంగాణ’ వినిపించేది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ గీతానికి గౌరవం దక్కలేదు. అందుకే మేం ‘జయజయహే తెలంగాణ’ను రాష్ట్ర గీతంగా ప్రకటించాం.

పదేళ్లపాటు తెలంగాణ తల్లి వివక్షకు గురైంది.

సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం.

ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారు. తమ పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించారు. వారిని గుర్తించి గౌరవించాల్సిన



అవసరం ఉంది. మొత్తం 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, అమరవీరుల స్తూపం రూపశిల్పి ఎక్కా యాదగిరి, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, పాశం యాదగిరి, బండి యాదగిరి, గూడ అంజయ్య, గద్దర్, జయరాజ్ కుటుంబాలకు రూ.కోటి చొప్పున నగదు, 300 గజాల స్థలం బహుమానంగా ఇస్తున్నాం” అని రేవంత్ రెడ్డి తెలిపారు.

డిసెంబర్ 9వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన డిసెంబర్ 9నే వచ్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నామని, కానీ, ఆ ఆకాంక్షలు మాత్రం గత పదేళ్లు నెరవేరలేదని చెప్పారు.

“ప్రజలు తొమ్మిదిన్నరేళ్లు నిర్బంధాల మధ్య గడిపారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టి అతలాకుతలం చేశారు. భారీ అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించాం. రైతు రుణమాఫీ కింద రూ.21వేల కోట్లు ఇచ్చాం. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాన్ని ఇచ్చారు. భారీ అప్పుల్లో ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పదేళ్లపాటు విద్యార్థుల డైట్ ఛార్జీలను గత ప్రభుత్వం పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత డైట్ ఛార్జీలను ఒకేసారి 40శాతం పెంచాం. గురుకులాలకు కూడా గత ప్రభుత్వం సరైన భవనాలు నిర్మించలేదు” అని భట్టి అన్నారు.

# స్కాలర్ షిప్ ల ప్రదానోత్సవం..

**కరపత్రం డిసెంబర్ 9 జనతెలంగాణ ,**

బద్రి విశాల్ పన్నాల్ పిట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలోపదవ తరగతి, ఇంటర్మీడియట్ ,డిగ్రీ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్కాలర్ షిప్ లు ప్రదానోత్సవం..ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం కార్యక్రమంలో పాల్గొన్న బద్రి విశాల్ పన్నాల్ పిట్టి ట్రస్ట్ ప్రతినిదులు , శరత్ బి పిట్టి , అజిత్ గుప్త , వినయ్ కుమార్ , విద్యార్థుల తల్లిదండ్రులు..దాదాపు 600 మందికి స్కాలర్ షిప్ లను ప్రధానం చేసిన బద్రి విశాల్ పన్నాల్ పిట్టి ట్రస్ట్..మంత్రి పొన్నం ప్రభాకర్ బద్రి విశాల్ పన్నాల్ పిట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయం...స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు ..విద్యార్థులు తమ ప్రతిభ మేధా శక్తిని ఉపయోగించాలి.తమ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలిలక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడానికి కష్టపడాలి గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ మార్గంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి..

# ప్రజావాణిలో సోమిడి వేణు ప్రసాద్ వినతి..



**కరపత్రం డిసెంబర్ 9 జన తెలంగాణ,**

కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని గాంధీ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైనర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ప్రసాద్ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు దాదాపు ఆరుగురు మృత్యువాత పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ రహదారిలో అనేక పాఠశాలలు ఉన్నాయని , రహదారి మీదుగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థులకు అతివేగంగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడి రహదారిలో పాఠశాలలున్న ప్రాంతంలోని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, వైట్ లైన్స్ ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.

# సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి

అసెంబ్లీలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఆరు దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆత్మబలిదానాలను గుర్తించిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా పెద్దమ మనసుతో తెలంగాణ రాష్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నాడు తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేస్తుంటే.. ఆ కన్నతల్లుల కడుపుకోత చూడలేక ఓ తల్లిగా సోనియా గాంధీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అకాంక్షలను నెరవేర్చారని పేర్కొన్నారు. అనాడు కొత్తగా రెండు రాష్ట్రాలను ఏర్పాటు చేసిన అనాటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కలను మాత్రం నెరవేర్చలేకపోయిందని తెలిపారు. స్వరాష్ట్ర అకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు ఏనాటికి మర్చిపోరని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం సాకారమైంది కాబట్టే.. మన నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించుకోవడంతో పాటు సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. తెలంగాణ తల్లి నూతన విగ్రహావిష్కరణను శాసన మండలిలో.. సభ్యులు పార్టీలకు అతీతంగా అందరూ స్వాగతిస్తు.. ప్రభుత్వాన్ని అభినందించారని వెల్లడించారు.

# అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన



**కరపత్రం డిసెంబర్ 9 జన తెలంగాణ,**

ఈ నెల 11న ఉదయం 8.33 గంటలకు సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగ రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని దేవాదాయ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి మంత్రి సురేఖ గారిని అసెంబ్లీలోని మంత్రి ఛాంబర్ లో కలిసి ఆహ్వానపత్రికను అందించారు. నిర్ణీత సమయంలోనే ముత్యాలమ్మ దేవాలయ నవీకరణతో పాటు గర్భాలయంలో ముత్యాలమ్మ వారి విగ్రహ పునఃప్రతిష్టకు చర్యలు చేపట్టినందుకుగాను మంత్రి సురేఖ అధికారులను అభినందించారు. ముత్యాలమ్మ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని పండుగలా జరపాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఆశయాల మేరకు భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా దేవాలయాలను తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.